శివాలయాల్లో ప్రత్యేక పూజలు

తడ: మండలంలోని శివాలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. మాంబట్టు పంచాయతీ చిన్న మాంబట్టులో వెలసిన గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో తిరుపతి స్విమ్స్‌కు చెందిన కారణి మునుస్వామి ఆధ్వర్యంలో అభిషేకం, గోపూజ చేశారు. తిరుపతికి చెందిన ఇండ్ల భాగ్యవతి, ప్రభాకర్ దంపతులు అన్నదానం, హరికథా గానం ఏర్పాటు చేశారు. స్వామి అభిషేకానికి పాత్ర, సామగ్రి అందజేశారు. మాంబట్టుకు చెందిన చిల్లకూరు దేవేందర్‌రెడ్డి అన్నపూర్ణ అన్నదాన ట్రస్టుకు రూ.40 వేల విలువైన మైక్ సెట్‌ను అందజేశారు. అన్నదాన ట్రస్టుకు కర్నూలుకు చెందిన మల్లికార్జునాచారి రూ.10,116 విరాళం ఇచ్చారు.

ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం ముందంజ

గూడూరు రూరల్ : నిరుద్యోగ సమస్యను పరిష్కరించే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం సుమారు 4.50 లక్షలు ఉద్యోగాలు ఇచ్చిందని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. గూడూరు పట్టణంలోని ఎస్‌కేఆర్ కళాశాలలో సోమవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో 35 వేల మందికి మాత్రమే ఉద్యోగ అవకాశాలు లభించాలయని తెలిపారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే 4.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే ప్రతి ఆరు నెలలకు ఒకసారి వివిధ పరిశ్రమల ప్రతినిధులతో కలసి ఆయా ప్రాంతాల్లో మెగా జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం 19 కంపెనీల ప్రతినిధులు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు వివరించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి క్యామ్ మోహన్, ఎంప్లాయ్‌మెంట్ అధికారి రమణ, ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు, నరసయ్య, మురళీ, సుభాన్, రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

కండలేరులో 11.170 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో సోమవారం నాటికి 11.170 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగకు 40 క్యూసెక్కులు, పిన్నేరు వాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లో లెవల్ స్లూయిజ్‌కు 10 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

కలువాయి: మండలంలో వారం రోజులుగా చేపట్టిన గంథాలయ వారోత్సవాలు సోమవారం ముగిశాయి. స్థానిక గ్రంథాలయంలో సోమవారం లైబ్రరీ అసిస్టెంట్ సుధాకర్, జెడ్పీ ఉన్నత పాఠశాల లైబ్రరీ అసిస్టెంట్ కృష్ణజ్యోతి విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు పుస్తక పంపిణీ కేంద్రం నిర్వాహకులు బాలకృష్ణారెడ్డి, సుశీలమ్మ ద్వారా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డ్రాయింగ్ ఉపాధ్యాయులు పెంచలనరసయ్య, డి.కృష్ణయ్య పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

పక్కాగా కుల గణన చేపట్టాలి


మాట్లాడుతున్న ఏడీ శివనాయక్

సైదాపురం: ఈ నెల 27 నుంచి వచ్చే నెల 3 వరకు కుల గణనను పక్కాగా చేపట్టాలని వ్యవసాయశాఖ ఏడీ శివనాయక్ తెలిపారు. ఆయన సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కుల గణనపై గ్రామ, మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ సచివాలయాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు సచివాలయం సిబ్బంది, వలంటీర్లను సమన్వయం చేసుకుంటూ కుల గణన సర్వే తప్పులు లేకుండా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పాటు

చేపల వేట ప్రధాన వృత్తిగా జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా అన్ని విధాలా తోడ్పాటు అందిస్తోంది. ముఖ్యంగా చేపల వేటకు నిషేధం విధించిన సమయంలో కుటుంబాల పోషణ కష్టంగా మారకుండా మత్స్యకార భరోసా కింద ఏటా నిధులు ఇస్తూ ఆదుకుంటోంది. అలాగే చేపల వేటకు వినియోగించే బోట్లు, డీజిల్‌పై రాయితీలు కల్పిస్తోంది. మత్స్యకారుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోంది. దీంతో మత్స్యకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. – చిల్లకూరు

- మత్స్యకారులకు పలు ప్రోత్సాహకాలు
- ఐదు విడతలుగా మత్స్యకార భరోసా


సముద్రం ఒడ్డున నిలిపి ఉన్న మత్స్యకారులు బోట్లు

తిరుపతి జిల్లాలో చిల్లకూరు నుంచి తడ వరకు ఐదు తీర ప్రాంత మండలాలు ఉన్నాయి. అందులో చిల్లకూరు, కోట, వాకాడు, సూళ్లూరుపేట, తడ మండలాల్లో 53 మత్స్యకార గ్రామాలు, కుప్పాలు ఉన్నాయి. సుమారు 16 వేల మంది మత్స్యకారులు చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వారు చేపల వేటకు వెళ్లేందుకు ఏడు సముద్రపు ముఖద్వారాలు ఉన్నాయి. 35 మర పడవలు, 4 వేలకు పైగా ఇంజిన్, సాధారణ బోట్లు ఉన్నాయి. వీరి సంక్షేమం కోసం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పలు పథకాలు అమలుచేస్తోంది. తాజాగా మంచి నీరు, ఉప్పు నీరు కలిసే పులికాట్ సరస్సు పూడిక తీత పనులకు మంగళవారం సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా మత్స్యకారులతో పాటు మత్స్యకార సహకార సంఘాల్లోని ఎస్సీ, ఎస్టీలు చెరువుల్లో చేపలు పట్టుకుని జీవనం సాగించేలా ప్రభుత్వం 6 లక్షల చేపల పిల్లలను సరఫరా చేసింది. అలాగే పరిశుభ్రమైన సీ ఫుడ్ అందించేలా మూడు ప్రాంతాల్లో హబ్‌లు, వాటి కింద ఇప్పటి వరకు 100కు పైగా అవుట్‌లెట్లను ఏర్పాటు చేసింది.

మత్స్యకార భరోసా లబ్ధిదారులు	-	3,356 మంది
ఈ ఏడాది మొత్తం అందించిన నగదు	-	రూ3,35,6 కోట్లు
జిల్లాలో మొత్తం బోట్లు	-	797
బోట్లకు డీజిల్ కింద ఇస్తున్న రాయితీ	-	రూ.8,04,051

ఇబ్బందులు తప్పాయి

ప్రభుత్వం ఇస్తున్న సహకారంతో ఇబ్బందులు తప్పాయి. గతంలో చేపల వేట విరామ సమయంలో ఇచ్చే నగదును ప్రభుత్వం సక్రమంగా ఇవ్వకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడ్డాం. నేడు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి క్రమం తప్పకుండా భరోసా నగదు అందజేస్తున్నారు.

- నరసింహులు, మోమిడి, చిల్లకూరు మండలం

కలసి కట్టుగా ఉండడమే కోరుకుంటాం

మత్స్యకారులు అందరూ కలసి కట్టుగా ఉండడమే కోరుకుంటాం. మత్స్యకార గ్రామాల్లో ఎలాంటి సమస్య వచ్చినా అందరం కలిసి నిర్ణయం తీసుకుంటాం. గ్రామాల అభివృద్ధికి అందరం సహకారం అందించుకుంటాం. మమ్మల్ని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎంతగానో ఆదుకుంటోంది.

- వెంకటరమణయ్య, తూపిలిపాళెం, వాకాడు మండలం

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

జిల్లాలోని మత్స్యకారులకు ప్రభుత్వం ఎంతగానో అండగా నిలుస్తోంది. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులకు ఇప్పటికే ఐదు విడతలుగా మత్స్యకార భరోసా అందించింది. చెరువులు, నదీ ప్రాంతాల్లో చేపలు పట్టుకునే వారికి సుమారు 6 లక్షల చేపల పిల్లలను ఉచితంగా అందజేశాం.

- శ్రీనివాసనాయక్, జేడీ, తిరుపతి జిల్లా

క్లుప్తంగా

మొక్కల పెంపకం సామాజిక బాధ్యత



బీసీ గురుకుల పాఠశాలలో మొక్కలు నాటుతున్న వాకాడు, కోట జెడ్పీటీసీ రామకృష్ణ, కోటయ్య

కోట: మొక్కల పెంపకం సామాజిక బాధ్యతని వాకాడు, కోట జెడ్పీటీసీలు రౌతు రామక్రిష్ణ, దాసరి కోటయ్య తెలిపారు. మండలంలోని గురుకుల పాఠశాలల్లో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కోటలోని ఎస్సీ గురుకుల పాఠశాలలో 60, బీసీ బాలుర గురుకుల పాఠశాలలో 50, విద్యానగర్‌లోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో 50 మొక్కలు నాటారు. రౌతు రామక్రిష్ణ మాట్లాడుతూ తాను ఎస్సీ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థినన్నారు. గురుకుల పాఠశాలల్లో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం ద్వారా విద్యార్థులకు స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. ప్రిన్సిపాళ్లు వెంకటేశ్వర్లు, నారాయణ రావు, మూర్తి పాల్గొన్నారు.

మయూరి శ్యామ్‌కు రోటరీ సత్కార్ అవార్డు



అవార్డు అందుకుంటున్న మయూరి శ్యామ్

గూడూరు రూరల్: రోటరీ అసిస్టెంట్ గవర్నర్‌గా పనిచేస్తున్న మయూరి శ్యామ్ యాదవ్‌కు రోటరీ అసిస్టెంట్ ట్రైనర్ 2022–23కు క్లబ్ ప్రతినిధులు సత్కార్ అవార్డును ప్రదానం చేశారు. మయూరి శ్యామ్ యాదవ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన రోటరీ క్లబ్ ముంబయి టూ గోవా కోస్తా, సెరానా, క్రూయిజ్‌లో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయనకు అవార్డు ఇచ్చారు. రోటరీ మాజీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వెంకటేష్, 3160 మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఒమ్మిన సతీష్‌బాబు పాల్గొన్నారు. మయూరి శ్యామ్‌కు పలువురు అభినందించారు.

పోలేరమ్మ ఆలయానికి రూ.లక్ష విరాళం



నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి చెక్కు అందజేస్తున్న దాతలు

సైదాపురం(వెంకటగిరి) : వెంకటగిరి శక్తి స్వరూపిణి పోలేరమ్మ ఆలయానికి కోబాకు పోలిరెడ్డి కుటుంబ సభ్యులు రూ.లక్ష విరాళం ఇచ్చారు. వారు చెక్కును సోమవారం వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి అందజేశారు. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. దాతలు స్వచ్ఛందంగా ఆలయ అభివృద్ధికి చేయూత ఇవ్వాలని కోరారు.

దేవాదాయ శాఖ ఈవో శాంతరావు మృతి

నాయుడుపేట టౌన్ : దేవాదాయ శాఖకు చెందిన నాయుడుపేట గ్రూపు దేవాలయాల కార్యనిర్వాహణాధికారి పాయసం శాంత రావు(60) సోమవారం ఆకస్మికంగా మృతిచెందారు. నెల్లూరులో పట్టణంలో ఉన్న గృహంలో సోమవారం ఉదయం ఆయన ఉన్నట్టుండి అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. ఈవో మృతి పట్ల స్థానిక పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గంధవల్లి సిద్ధయ్య, పలు ఆలయాల నిర్వాహకులు సంతాపం తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఆటల పోటీలు

సైదాపురం: గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఆటల పోటీలు నిర్వహించేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. ఆయన సోమవారం పీఈటీలు, పీడీలతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ క్రీడా మైదానాన్ని గుర్తించి అభివృద్ధి చేసేందు కు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను తయారుచేయాలని ఆదేశించారు. ఎంఈవోలు దయాకర్, సుప్రియ, ఏఈఈ పీఆర్ వీరమణి పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందనలు

చిల్లకూరు : సేంద్రియ వ్యవసాయం- ఉపయోగాలు అన్న అంశాలను సైన్సు కాంగ్రెస్‌లో ప్రదర్శించి అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థి సుబ్రమణ్యంను ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు. మండలంలోని చింతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదివే టి.సుబ్రమణ్యం సైన్సు టీచర్ దుర్గాశారద సూచనలతో తిరుపతిలో 16న జరిగిన 31వ నేషనల్ చిల్డ్రన్ సైన్సు కాంగ్రెస్‌లో పాల్గొన్నాడు. అక్కడ సేంద్రియ వ్యవసాయం- ఉపయోగాలు అనే అంశంపై ఇచ్చిన ప్రదర్శన ఆకట్టుకుంది. జిల్లా స్థాయిలో అవార్డును అందుకున్నాడు. ఈ క్రమంలో విద్యార్థి సుబ్రమణ్యంను హెచ్‌ఎం శివసుబ్రహ్మణ్యం, సైన్సు ఉపాధ్యాయుడు పెంచలయ్య, రమణయ్య, రమేష్ తదితరులు అభినందించారు.

సంక్షేమ పథకాల అమలులో ఏపీకి మొదటి స్థానం





గూడూరు రూరల్ : బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, చిట్టమూరు: బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

గూడూరు రూరల్ : సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. ఆయన సోమవారం స్థానిక మాయా బజార్ ప్రాంతంలోని సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డు, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో అమలుచేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నా రు. పలు రాష్ట్రాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇక్కడికి వచ్చి పథకాలను అధ్యయనం చేస్తున్నారని వివరించారు. సంక్షేమ సారథి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి సీఎంను చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ బొమ్మిడి శ్రీనివాసులు, నాయకులు కోడూరు మీరారెడ్డి, బట్టా గోపీయాదవ్, జేసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, అజీజ్ ఖాన్, మురళీ, అల్తాఫ్, సచివాలయం కన్వీనర్ జీనత్, భవాని తదితరులు పాల్గొన్నారు.

చిట్టమూరులో..

చిట్టమూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తెలిపారు. మండలంలోని గునపాటిపాళెం గ్రామ సచివాలయంలో సోమవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డు, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, రాజారెడ్డి, కామిరెడ్డి కస్తూర్ రెడ్డి, జెడ్పీటీసీ చిప్పల వెంకటయ్య, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, నాయకులు రఘునాథరెడ్డి, రవీంద్రరెడ్డి, ఎంపీడీవో షాలెట్, ఈఓపీఆర్డీ మనోహర్ గౌడ్ పాల్గొన్నారు.

జగన్ పాలనలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

రాపూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పావకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ లక్ష్మీనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి తెలిపారు. వేపినాపి గ్రామంలో సోమవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. తెగచర్ల ఎంపీటీసీ బుజ్జిరెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గంగిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు కలపాటి మధుసూదన్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటరమణారెడ్డి, బాలకృష్ణారెడ్డి, లీలామోహన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య, పిచ్చిరెడ్డి, అంకయ్య పాల్గొన్నారు.

ఓజిలిలో…

ఓజిలి: ఓజిలి సచివాలయంలో సోమవారం ఎంపీడీవో రజనీకాంత్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ అరుణారెడ్డి, జెడ్పీటీసీ రవీంద్రరాజు, మండల కన్వీనర్ హరనాథ్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, నాయకులు వెంకటసుబ్బరాజు, ముమ్మడి సుబ్బురావుయాదవ్, మధుసూదన్‌రెడ్డి, వి.హరనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ రఘురామరాజు, ప్రసాద్‌రాజు, రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహనకే బోర్డులు

చిల్లకూరు : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఎంతమంది లబ్ధిపొందారనే విషయంపై అవగాహన కల్పించేందుకే సచివాలయాల్లో బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్టు ఈఓపీఆర్డీ మాణిక్యం తెలిపారు. మండలంలోని మోమిడి సచివాలయంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. సర్పంచ్ ఈదూరు లావణ్య, పంచాయతీ కార్యదర్శి పద్మజ, నాయకులు జానకిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ రథసారథి సీఎం జగన్

సైదాపురం: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ రథసారథి అని గ్రామ సచివాలయ కన్వీనర్ గోపువరం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని చాగణం సర్పంచ్ ఇండ్ల పెంచలయ్య అధ్యక్షతన సోమవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్, నేతలు బద్వేల్ రాజారెడ్డి, సుబ్బారెడ్డి, గంగయ్య, తిరుపాలయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

చెప్పింది చేస్తాడు.. చేసేదే చెబుతాడు..

తడ: పేదల కన్నీళ్లు తుడిచేందుకు, ఇచ్చి మాట నిలుపుకునేందుకు ఎన్ని కష్టాలైనా ఎదుర్కొని పేదల పక్షాన నిలిచే వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా ఉండాలని కోరుకోవడంలో తప్పులేదని నాయకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం సోమవారం కొండూరు గ్రామంలో నిర్వహించారు. ఈఓపీఆర్డీ విజయ్‌కుమార్, నాయకులు చంద్రయ్య, సుబ్రమణ్యం, చెంచుకృష్ణ పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు

వెంకటగిరి రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలుచేస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మండలంలోని పాపమాంబపురం సచివాలయం పరిధిలో సోమవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు, నాయకులు నారాయణ, తిరుపాల్‌రెడ్డి, రాజారెడ్డి, కుమార్, వీరబాబు, బాలయ్య పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

కలువాయి: సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందని జెడ్పీటీసీ బి.అనిల్‌కుమార్ రెడ్డి తెలిపారు. కుల్లూరు సచివాలయం–2 పరిధిలోని వెంకటరెడ్డిపల్లిలో సోమవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మాదాసు యజ్ఞపవన్, ఎంపీటీసీ రాజమ్మ, సర్పంచ్ అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

సైదాపురం (వెంకటగిరి) : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి వైఎస్సార్ సీపీ కార్యకర్తపైనా ఉందని ఆ పార్టీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు తెలిపారు. పట్టణంలోని పాతశివాలయం వీధి సచివాలయంలో సోమవారం ఏపీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వైస్ చైర్మన్ ఎస్.బాలయ్య, కౌన్సిలర్లు ధనియాల రాధ, కాసా కృష్ణమూర్తి, ఆరి శంకరయ్య, గోపాలకృష్ణ, నాయకులు సిహెచ్ మురళీ, కందాటి రాజారెడ్డి, మేరువ నరసింహులు, యస్థాని శ్రీనివాసులు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నకు మద్దతు ఇవ్వాలి

వాకాడు : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగనన్నకు మరొకసారి మద్దతు ఇవ్వాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి కోరారు. ఆయన సోమవారం నెల్లిపూడి గ్రామ సచివాయం పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కొడవలూరు దామోదర్‌రెడ్డి, రౌతు రామకృష్ణ, వాకాటి నాగభూషణమ్మ, నాయకులు సుధాకర్‌నాయుడు, కోటిరెడ్డి, వెంకటయ్య, జనార్థన్‌రెడ్డి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగనన్నతోనే అభివృద్ధి

బాలాయపల్లి(డక్కిలి): సీఏ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జీ బాబి చౌదరి తెలిపారు. మండలంలోని కోటంబేడు సచివాలయంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ సురేంద్రరెడ్డి, సర్పంచ్ మస్తానమ్మ, నాయకులు ధనయ్య, వేణుగోపాల్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సురేష్, గోపాల్ పాల్గొన్నారు.

ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు

డక్కిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఇంటి ముంగిటకే సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని ఎంపీపీ గోను రాజశేఖర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పెట్లూరు జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మండలంలోని నాగవోలు సచివాలయంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కేశాని సుజాత, ఎంపీటీసీ బొల్లంపల్లి అమరావతి, నాయకులు బీ కృష్ణ, ప్రభాకర్‌బాబు, శివయ్య, వెంకటాద్రి, సురేష్, లక్ష్మయ్య, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

గడప గడపలోనూ విశేష ఆదరణ



లబ్ధిదారుకు సంక్షేమ బుక్‌లెట్ అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి రూరల్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సువర్ణ పరిపాలన అందిస్తున్నారని, దీంతో ప్రతి గడపలోనూ విశేష ఆదరణ లభిస్తోందని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం వెంకటగిరి పట్టణంలోని 7వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వారు పొందిన లబ్ధిని వివరించారు. వారి సమస్యలను తెలుసుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘతన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలును గుర్తించి మరొకసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కె.చంద్రశేఖర్, వైస్ చైర్మన్ సేతరాసి బాలయ్య, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, కౌన్సిలర్లు కళ్యాణి, ఏఎంఏ నారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ మల్లిరెడ్డి, నేతలు సీహెచ్ మురళీ, పేచీరాజ్, ప్రసాద్, రొంటాల చిన్నా తదితరలు పాల్గొన్నారు.

ఘనంగా సిద్ధలయ్య తిరనాళ్ల ప్రారంభం

సైదాపురం: సైదాపురం సమీపంలో ఉన్న సిద్ధలయ్య కోనలో కార్తీక మాసం మొదటి సోమవారం తిరనాళ్ల అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా సిద్ధలయ్యకోనలో వెలసిన నవకోటి, నవనాథుల సిద్ధలయ్య, వారి ప్రియశిష్యుడు సారంగధరుడికి పాలాభిషేకం చేశారు. అనంతరం విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. నవగ్రహదోష, కాలసర్ప, రాహుకేతు దోష నివారణ పూజలు చేశారు. భక్తులు స్వామి వారికి తలనీలాలు సమర్పించారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

నాయుడుపేట టౌన్ : స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలో సోమవారం సాయంత్రం ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. తొట్టంబేడు మండలం దయనేడు గ్రామానికి చెందిన గంధవల్లి సుబ్రహ్మణ్యం (55) నాయుడుపేటలో ఉన్న బంధువుల ఇంటి వచ్చాడు. తిరిగి స్వగ్రామం వెళ్లేందుకు ఆర్టీసీ బస్టాండుకు నడిచి వస్తున్నాడు. తిరుపతి నుంచి గూడూరుకు వెళుతున్న గూడూరు డిపోకు చెందిన ఆర్టీసీ హయ్యర్ బస్సు ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతన్ని స్థానికులు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయా ఆస్పత్రికి తీసుకెళ్లారు. పోలీసులు బస్సును స్వాధీనం చేసుకున్నారు. బాధితుడి సోదరుడు జి.రమణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక సోమవార పూజలు



రాపూరు శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నాయుడుపేట టౌన్ : పట్టణంలోని అన్నపూర్ణేశ్వరి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కరింబాయి పద్మజ, హరిబాబు దంపతులు ఆకాశ దీపాన్ని వెలిగించారు. స్వర్ణముఖీ నదితీరాన ఉన్న ప్రసూనాంబ సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయం వద్ద మహిళలు దీపాలు వెలిగించారు. అఖిలాండేశ్వరి దేవి సమేత జంబుకేశ్వర స్వామి ఆలయంలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. తిమ్మాజి కండ్రిగ సమీపంలో దుర్గామల్లేశ్వరి దేవి, పుదూరులోని హనుమదీశ్వర స్వామి, జువ్వల పాళెం, తుమ్మూరులోని శివాలయాల్లో పూజలు చేశారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

సూళ్లూరుపేట : పట్టణంలోని రైల్వేస్టేషన సమీపంలో వున్న శ్రీగంగా పార్వతి సమేత నాగేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు చేశారు. ఆలయ పాలక మండలి చైర్మన్ చెన్నారెడ్డి సుబ్రమణ్యస్వామిరెడ్డి మహిళలు దీపాలు వెలిగించుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

మల్లాం ఆలయంలో కార్తీకమాస పూజలు

చిట్టమూరు: మండలంలోని మల్లాంలో వెలసిన కామాక్షీదేవి సమేత మార్కండేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా విశేష పూజలు చేశారు. అర్చకుడు గూడలి సుధీర్ శర్మ ఆధ్వర్యంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. సాయంకాలం ఆకాశ దీప దర్శన కార్యక్రమాన్ని చేపట్టారు.

భక్తులతో కిక్కిరిసిన శివాలయం

రాపూరు: స్థానిక పురాతన రామనాథేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి కుంకుమార్చనతోపాటు పూలంగి సేవ చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. సాయంత్రం కార్తీక దీపాలు వెలిగించారు.

కనులపండువగా శివ పార్వతుల కల్యాణం

డక్కిలి : మండలంలోని దేవుని వెల్లంపల్లిలో వెలసిన స్తంభాలగిరి ఈశ్వరయ్యస్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా శివపార్వతుల కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు కార్తీక దీపం వెలిగించారు. ఈవో శ్రీధర్‌నాయుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సీఎం సభకు పెళ్లకూరు నుంచి వంద బస్సులు

పెళ్లకూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సూళ్లూరుపేటలో నిర్వహించనున్న మత్స్యకార భరోసా సమావేశానికి పెళ్లకూరు మండలం నుంచి వంద బస్సులు బయలుదేరనున్నట్లు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఆయన సోమవారం తన నివాసంలో మాట్లాడుతూ మంగళవారం ఉదయం 6 గంటలకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి బస్సు బయలుదేరుతుందని తెలిపారు.

ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేయండి

డక్కిలి: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంఈవో–2 జగదీష్ బాబు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం వలంటీర్లు, పంచాయతీల కార్యదర్శులు, పీఈటీలు, పీడీలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 14 సచివాలయాల పరిధిలో ఆయా గ్రామాల్లో వలంటీర్లు 15 ఏళ్లు దాటిన బాల బాలికలకు క్రీడా పోటీలకు సంబంధించి డిసెంబరు 11వ తేదీకి రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ఆయా సచివాలయాల దగ్గర నిర్వహించాలన్నారు. పోటీల్లో గెలుపొందిన టీమ్‌లు మండల స్థాయి పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో–1, వెంకటేశ్వర్లు, పీఈటీలు సుధాకర్, వెంకటయ్య, నరేష్, పంచాయతీ కార్యదర్శులు హరనాథ్, ఏడుకొండలు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే జగన్ రావాలి



ప్రజాతీర్పును కోరుతున్న మధుసూదనరెడ్డి

పుత్తూరు: సంక్షేమం, అభివృద్ధి పథకాలు కావాలంటే మళ్లీ జగన్ సీఎంను చేసుకోవాలని నగరి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మధుసూదనరెడ్డి పిలుపునిచ్చారు. ఆయన సోమవారం పుత్తూరు మండలం రామకృష్ణాపురం సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించి ప్రజాతీర్పును కోరారు. ఆయన మాట్లాడుతూ జగనన్న సీఎం కాగానే సంక్షేమ సామ్రాజ్యాన్ని స్థాపించారని చెప్పారు. మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబాలను సంక్షేమ పథకాలతో ఆదుకొంటున్నారని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధి పనుల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలిపారు. దేశంలో ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో కొత్తగా ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలన్నారు. ప్రస్తుతం ప్రజల్లో నెలకొన్న సంతోషం ఇలాగే కొనసాగాలంటే ఏపీకి జగనన్న మళ్లీ సీఎం కావల్సిందేనని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, గ్రామ సర్పంచ్ విరిత, వైఎస్సార్ సీపీ నాయకులు మురళీయాదవ్, దేవేంద్రరెడ్డి, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఆగస్ట్ మిలియాస్‌కు ఘన నివాళి

నాయుడుపేట టౌన్ : దక్షిణ భారతదేశంలో లూథరన్ చర్చిల వ్యవస్థాపకుడు రెవరెండ్ ఆగస్ట్ మిలియాస్ జయంతిని సోమవారం బేరిపేట సౌత్ ఆంధ్ర లూథరన్ చర్చిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.90 లక్షలతో పునఃనిర్మించిన బేరిపేటలో ఉన్న ఎస్ఏఎల్‌సీ చర్చిని ప్రారంభించారు. ఈ సందర్భంగా యూఈఎల్‌సీఐ సెక్రటరి రెవరెండ్ డాక్టర్ జాషువా పీటర్ మాట్లాడుతూ జర్మనీకి చెందిన ఆగస్ట్ మిలియాస్ నాయుడుపేటను కేంద్రంగా చేసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఆయన ఇక్కడే మృతిచెందడంతో చర్చిలోనే సమాధి చేసినట్టు తెలిపారు. అనంతరం ఆగస్ట్ మిలియాస్ విగ్రహం వద్ద జాషువ పీటర్, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల ఎస్ఏఎల్‌సీ బిషప్ రైట్ రెవరెండ్ డాక్టర్ ఈ విజయభాస్కర్, మాజీ బిషప్, పాస్టర్ రైట్ రెవరెండ్ ఓ మైకేల్ బెన్‌హర్ నివాళులర్పించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆగస్ట్ మిలియాస్ జీవిత చరిత్ర పుస్తకాలను ప్రొఫెసర్ కలపాటి జాషువా ఆవిష్కరించారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

వెంకటగిరి రూరల్ : ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య తెలిపారు. స్థానిక సచివాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు.

గురుకుల పాఠశాలకు ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న జెడ్పీటీసీ రామకృష్ణ

వాకాడు : స్థానిక బాలయోగి గురుకుల పాఠశాలకు సోమవారం జెడ్పీటీసీ రౌతు రామకృష్ణ రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని ప్రిన్సిపాల్ రామానుజం ఆచార్యులు అందజేశారు. అలాగే హైబ్రీడ్ టెంకాయ, మామిడి మొక్కలు ఇంటింటికీ ఉచితంగా ఇచ్చారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



బహుమతులు అందుకున్న విద్యార్థులతో గ్రంథాలయ అధికారులు

వెంకటగిరి రూరల్ : పట్టణంలోని తూర్పువీధిలోని మహాత్మగాంధీ గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభమైన వారోత్సవాల్లో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ విప్ పూజారి లక్ష్మి, గ్రంథాలయ అధికారి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన బాంఢాగారాలు

నాయుడుపేట టౌన్ : గ్రంథాలయాలు విజ్ఞాన బాంఢాగారాలని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక కౌన్సిలర్ కావేరిపాకం అశోక్ కుమార్ తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయాధికారి షేక్ అతావుల్లా, అధ్యాపకుడు సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

కలువాయి మండలంలో వరి సాగు వద్దు

కలువాయి: సోమశిల జలాశయంలో తగినంత నీరు లేనందున కలువాయి మండలంలో చెరువులు, దక్షిణ కాలువ కింద వరి సాగు చేయవద్దని ప్రాజెక్ట్ సబ్ డివిజన్ డీఈ సురేష్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నెల్లూరు జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు వరి సాగు చేయరాదని సూచించారు. చెరువుల్లో ఉన్న నీటిని కూడా తాగునీటి అవసరాల కోసమే వాడుకోవాలన్నారు. జలాశయానికి నీరు వస్తుందని, నీటిని విడుదల చేస్తారని భావించి ఎవరైనా వరి సాగు చేస్తే నష్టపోతారని పేర్కొన్నారు.